
ఆంధ్రజ్యోతి
5 సంగారెడ్డి మెదక్ జిల్లాల వార్తలు
శనివారం 9 మార్చి 2024





గర్భగుడిలో దర్శనమిస్తున్న వనదుర్గామాత



దుర్గమ్మ విగ్రహంతో ఊరేగింపు

మెదక్, సంగారెడ్డి జిల్లాల పరిధిలో మహాశివరాత్రి పర్వదినాన్ని శుక్రవారం భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆదియోగిని కొలిచేందుకు తెల్లవారుజాము నుంచే శివాయాలకు భక్తులు పోటెత్తారు. హరహర మహాదేవ.. శంభో శంకర.. అంటూ శివనామ స్మరణతో ఆలయాలు మార్మోగాయి. ఉపవాస దీక్షలు ఆచరించినవారు సాయంత్రం శివ దర్శనం చేసుకున్నారు. జాగరణలో భాగంగా రాత్రంతా ఆలయాల్లో భజనలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. లింగోద్భవ సమయంలో పరమశివుడికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

# శివోహం



## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

- శివాలయాలకు పోటెత్తిన భక్తులు
- శివనామ స్మరణతో మార్మోగిన క్షేత్రాలు
- ఏడుపాయల జాతర ప్రారంభం
- పుణ్య స్నానాలతో పులకరించిన భక్తులు
- పట్టు వస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించిన ఎమ్మెల్యే, కలెక్టర్
- ఝరాసంగంలో కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

పాపన్నపేట, మార్చి 8 : భక్తుల కొంగు బంగారమైన ఏడుపాయల వనదుర్గామాత క్షేత్రంలో మహాశివరాత్రి జాతర శుక్రవారం అంగరంగ వైభవంగా ప్రారంభమైంది. వేదపండితులు ఉదయాన్నే అమ్మవారికి సుప్రభాతసేవ, అభిషేకం, విశేషపూజలు నిర్వహించి జాతరకు అంకురార్పణ చేశారు. పట్టువస్త్రాలు, బంగారు కిరీటం, ముత్యాలహారం, ముక్కుపోగు, తీరొక్క నగలతో అమ్మవారిని అలంకరించారు. భక్తుల తెల్లవారుజాము నుంచే తరలివచ్చి మంజీరా నదిలో పుణ్యస్నానాలు ఆచరించి అమ్మవారిని దర్శించుకున్నారు. ఉపవాసం ఆచరించినవారు సాయంత్రం అమ్మవారిని దర్శించుకుని దీక్ష విరమించారు.

### తరలివస్తున్న భక్తులు

దారులన్నీ ఏడుపాయల వైపే అన్నట్టు జాతరకు జనాలు భారీగా తరలివస్తున్నారు. బండ్ల ఊరేగింపును తిలకించడానికి భక్తులు సుదూర ప్రాంతాల నుంచి పిల్లాపాపలతో, మూటాముల్లె నెత్తిన పెట్టుకుని తరలివస్తున్నారు. ఇప్పటికే చేరుకున్న భక్తులు ఆలయం చుట్టూ ఉన్న అటవీ ప్రాంతంలో గూడారాలు వేసుకుని జాగరణ చేశారు. ఘనపురం ఆనకట్ట నుంచి నీటిని విడుదల చేయడంతో మంజీరా పాయలు పొంగిపొర్లుతున్నాయి. లోతట్టు ప్రాంతాలకు భక్తులు వెళ్లకుండా పోలీసులు జాగ్రత్తలు తీసుకున్నారు. పాపన్నపేట మండలం నాగ్సాన్‌పల్లి వైపు, కొల్చారం మండలం పోతంశెట్టిపల్లి వైపు పార్కింగ్ ఏర్పాటు చేసి వాహనాలు లోపలికి రాకుండా పోలీసులు నియంత్రించారు. ఆర్టీసీ ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేయడంతో వేలాదిగా భక్తులు జాతరకు చేరుకుంటున్నారు. తాత్కాలిక బస్టాండ్ల నుంచి ఆలయానికి ఉచిత బస్సులు ఏర్పాటు చేసి భక్తులను చేరవేశారు. మెదక్ డీఎస్పీ రాజేష్, అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, ఆర్డీవో రమాదేవి, ఈవో మోహన్‌రెడ్డి, ఛైర్మన్ బాలాగౌడ్, తదితరులు ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు. అన్ని ప్రభుత్వ శాఖలు స్టాళ్లను ఏర్పాటుచేసి సేవలను అందిస్తున్నారు. జాతర రోజులైనా వారం రోజుల పాటు భక్తుల రద్దీ కొనసాగే అవకాశం ఉండడంతో ఇందుకు తగినట్లు ఏర్పాట్లు చేస్తున్నారు.

### నేడు బండ్ల ఊరేగింపు

ఏడుపాయల జాతరలోనే ప్రత్యేకమైన బండ్ల ఊరేగింపు శనివారం సాయంత్రం నిర్వహించనున్నారు. ఆనవాయితీ ప్రకారం చుట్టుపక్కల గ్రామాల నుంచి వందలాదిగా అందంగా అలంకరించిన బండ్లు ఏడుపాయలకు తరలిరానున్నాయి. పెద్ద సంఖ్యలో భక్తులు ఊరేగింపును తిలకించడానికి విచ్చేస్తారు.



వనదుర్గామాతకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్న ఎమ్మెల్యే రోహిత్‌రావు, మెదక్ కలెక్టర్ రాహుల్‌రాజ్

### పట్టువస్త్రాలు సమర్పించిన ఎమ్మెల్యే రోహిత్, కలెక్టర్ రాహుల్‌రాజ్

ప్రభుత్వం తరఫున మెదక్ ఎమ్మెల్యే రోహిత్‌రావు, కలెక్టర్ రాహుల్‌రాజ్ వనదుర్గామాతకు పట్టువస్త్రాలు, ఒడిబియ్యం సమర్పించి జాతరను ప్రారంభించారు. వారికి అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. ఈవో మోహన్‌రెడ్డి, ఛైర్మన్ బాలాగౌడ్, డైరెక్టర్లు వెంటరాగా పట్టు వస్త్రాలు, తలంబ్రాలతో ఊరేగింపుగా అమ్మవారికి సన్నిధికి చేరుకుని కలెక్టర్, ఎమ్మెల్యే దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. జ్యోతి ప్రజ్వలన చేసి జాతరను ప్రారంభించిన అనంతరం ఎమ్మెల్యే విలేకరులతో మాట్లాడారు. జాతరకు ప్రభుత్వం రూ.2 కోట్ల నిధులను కేటాయించిందని తెలిపారు. రూ.80 లక్షలతో ఆలయం ఎదుల శాశ్వత షెడ్డు ఏర్పాటు చేయనున్నట్టు వెల్లడించారు. కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు వెంకటేశ్వర్లు, రమేష్, మెదక్, నర్సాపూర్ ఆర్డీవోలు రమాదేవి, జగదీశ్వర్‌రెడ్డి, పాపన్నపేట తహశీల్దార్ లక్ష్మణ్‌బాబు, మెదక్ డీఎస్పీ రాజేష్, మెదక్ రూరల్, అల్లాదుర్గ్ సీఐలు కేశవులు, రేణుకారెడ్డి, పాపన్నపేట ఎస్సై నరేష్, డీఎంహెచ్‌వో చందూనాయక్, డీపీవో యాదయ్య, స్థానిక కాంగ్రెస్ నాయకులు, పాపన్నపేట ఎంపీపీ చందన, పాపన్నపేట మండల అధ్యక్షులు గోవింద్‌నాయక్, కాంగ్రెస్ నాయకులు ప్రశాంత్‌రెడ్డి, బొజ్జ పవన్, ఎంపీటీలు శ్రీనివాస్, రమేష్, జిల్లా కిసాన్ సెల్ నాయకులు శ్రీకాంతప్ప, మాజీ ఏడుపాయల ఛైర్మన్ పాశ నర్సింహులు, భరత్ గౌడ్, ఆలయ ధర్మకర్తలు పాల్గొన్నారు. కాగా, మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ కమిషనర్ అనిల్‌కుమార్ శుక్రవారం వనదుర్గామాతను దర్శించుకున్నారు. మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు కూడా అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. ఆయన వెంట బొల్లారం కార్పొరేటర్ బి.చంద్రారెడ్డి ఉన్నారు.



ఏడుపాయలలో యువతి హుషారు



కేతకీ ఆలయంలో క్యూలైన్లలో వేచి ఉన్న భక్తులు

### కేతకీలో దర్శనానికి 4 గంటల సమయం

ఝరాసంగం, మార్చి 8 : దక్షిణ కాశీగా పేరున్న కేతకీ సంగమేశ్వర స్వామి ఆలయంలో శుక్రవారం మహాశివరాత్రి ఉత్సవాలు వైభవంగా కొనసాగాయి. రాష్ట్రంతో పాటు కర్ణాటక, మహారాష్ట్రల నుంచి భక్తులు పెద్దసంఖ్యలో తరిలివచ్చారు. తెల్లవారుజామున 3 గంటల నుంచే స్వామివారి దర్శనం కోసం బారులుతీరారు. స్వామివారి దర్శనానికి 4 గంటల సమయం పట్టింది. శివస్వాములు ఇరుముడులను సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. వారి కోసం ప్రత్యేక క్యూలైన్లు ఏర్పాటు చేశారు. ఆలయానికి వచ్చిన భక్తులకు ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఆలయ అధికారి శశిధర్, ఎస్‌ఐ రాజేందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. జహీరాబాద్ నుంచి ఆర్టీసీ ప్రత్యేక బస్సులను నడిపారు.



### ఎంపీ, ఎమెల్యే, మాజీ మంత్రి పూజలు

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా కేతకీ సంగమేశ్వరస్వామి ఆలయంలో జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్, జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్‌రావు, మాజీ మంత్రి చంద్రశేఖర్, సంగారెడ్డి జిల్లా అడిషనల్ ఎస్పీ సంజీవ్‌రావులు ప్రత్యేక పూజలు చేశారు. వారికి ఆలయ అర్చకులు వేదామంత్రోచ్చారణలు, మంగళవాయిద్యాలతో స్వాగతం పలికారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వారికి శాలువ, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. అనంతరం వారికి అర్చకులు తీర్థప్రసాదాలను అందజేశారు.

### వీరభద్రస్వామిని దర్శించుకున్న భక్తులు

గుమ్మడిదల, మార్చి 8 : సంగారెడ్డి జిల్లాలో ప్రముఖ శైవక్షేత్రాల్లో ఒకటిగా పేరున్న గుమ్మడిదల మండలం బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయం శివరాత్రి సందర్భంగా శివనామ స్మరణలతో మార్మోగింది. ఉదయం నుంచే భక్తులు భద్రకాళీ సమేత వీరభద్రస్వామిని దర్శించుకుని అభిషేకాలు, కుంకుమార్చనలు నిర్వహించారు. ఉపవాస దీక్షలు విరమించడానికి కుటుంబ సభ్యులతో కలిసి సాయంత్రం పెద్దసంఖ్యలో భక్తులు తరలిరావడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో నిండిపోయింది. ప్రత్యేక పూజల అనంతరం ప్రసాదం స్వీకరించి ఉపవాస దీక్షలు విరివించారు. భక్తులు పెద్దఎత్తున రానున్న నేపథ్యంలో ఆలయ సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. విద్యుద్దీపాలతో అలంకరించారు.



వీరభద్ర ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు



జాతరకు తరలివస్తున్న వృద్ధ దంపతులు

## ధరణి స్పెషల్ డ్రైవ్‌కు 7,157 దరఖాస్తులు



మెదక్ మండలం ర్యాలమడుగులో రైతు దరఖాస్తును విచారిస్తున్న ఆర్‌ఐ లక్ష్మణ్, సర్వేయర్ దుర్గాభవానీ

- నేటితో ముగియనున్న కార్యక్రమం
- లాగిన్ వచ్చేంత వరకూ మాన్యువల్‌గానే

మెదక్, మార్చి 8 : ధరణి పోర్టల్‌లో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించడానికి రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్‌డ్రైవ్ నేటితో ముగియనున్నది. సీఎం ఆదేశాలతో అధికారులు ఈ నెల 1 నుంచి తొమ్మిది రోజులు ధరణి స్పెషల్‌డ్రైవ్ నిర్వహిస్తున్న విషయం తెలిసిందే. ఇందులో భాగంగా శుక్రవారం వరకు మొత్తం 17 మాడ్యువల్స్‌కు సంబంధించిన 7,157 పెండింగ్ దరఖాస్తులను గుర్తించారు. ఇందులో స్పెషల్‌డ్రైవ్‌లో 2,658 సమస్యలకు పరిష్కారం చూపారు. పరిష్కారం సాధ్యంకాని 988 దరఖాస్తులను తొలగించారు. 4,499 దరఖాస్తులు పెండింగులో ఉన్నాయి. వ్యక్తిగత కేసులకు సంబంధించిన నివేదికలను తహసీల్దార్లు సిద్ధం చేస్తున్నట్లు సమాచారం.

### జిల్లాలో 60 బృందాలు

ధరణి దరఖాస్తుల పరిష్కారానికి మెదక్ జిల్లాలో 60 ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేశారు. తహసీల్దార్, డిప్యూటీ తహసీల్దార్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ల నేతృత్వంలో పారాలీగల్ వలంటీర్లు, సర్వేయర్లు, వ్యవసాయ విస్తరణ అధికారులు, పంచాయతీ కార్యదర్శులను ఈ బృందాల్లో నియమించారు. మండలానికి మూడు టీమ్‌ల చొప్పున 20 మండలాల్లో ఈ బృందాలు పర్యటిస్తూ వివరాలు సేకరిస్తున్నాయి. మాడ్యూళ్ల వారీగా పెండింగ్ దరఖాస్తులను ఈ బృందాలకు అప్పగించారు. యూజర్ఐడీ ఇవ్వకపోవడంతో మ్యాన్యువల్‌గానే చెక్‌లిస్టు, ఉత్తర్వులు సిద్ధం చేస్తున్నారు.

### క్షేత్రస్థాయిలో విచారణ

ప్రతీ దరఖాస్తుకు సంబంధించి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి దరఖాస్తుదారులతో చర్చించి సమస్యలు తెలుసుకుంటున్నారు. పరిష్కరించేందుకు ఉన్న అన్ని అవకాశాలను పరిశీలిస్తున్నారు. ఇందుకోసం రెవెన్యూ రికార్డులను పరిశీలిస్తున్నారు. 1952-54 నాటి భూ రికార్డులను సైతం తెప్పించుకుని పొరపాట్లపై ఆరా తీస్తున్నారు. రికార్డులకు ప్రామాణికంగా భావించే కాస్రా, పహణీ, చేస్సాలా, సేత్వార్ రికార్డులు, ఆన్‌లైన్‌లోని ధరణి రికార్డులను పోల్చి చూస్తూ దరఖాస్తులను అనుమతించే విషయమై నివేదికలు తయారుచేస్తున్నారు.

### పెండింగ్‌లో మ్యూటేషన్లు

ధరణి పోర్టల్ రాకముందు కొందరు భూములు విక్రయించినా.. కొన్నవారు మ్యూటేషన్ చేసుకోకపోవడంతో పోర్టల్‌లో పాత యజమాని పేర్లే కనిపిస్తున్నాయి. ఇందుకు సంబంధించిన డిజిటల్ పాసుపుస్తకాలు పెండింగులో ఉన్నాయి. ఇలాంటి కేసుల్లో డిజిటల్ సిగ్నేచర్ కాకుండా, పాస్ పుస్తకం జారీ చేయకుండా ఉంటే, పెండింగ్ మ్యూటేషన్ కింద దరఖాస్తు చేసుకుంటే కొనుగోలు చేసినవారి పేరిట పాస్‌పుస్తకం కోసం సిఫార్సు చేస్తున్నారు. అమ్మిన యజమానిని, కొనుగోలు చేసిన వ్యక్తిని పిలిపించుకుని రిజిస్ట్రేషన్ డ్యాక్యుమెంట్లు, ఈసీ పరిశీలిస్తున్నారు. వాస్తవాలు నిర్ధారించుకుని అమ్మిన వ్యక్తి నుంచి అంగీకారపత్రం రాయించుకుని, ఆ వ్యక్తి పేరిట ఉన్న భూమి వివరాలను రికార్డుల నుంచి తొలగించి కొన్న వ్యక్తి పేరున నమోదు చేసే ప్రక్రియ చేపడుతున్నారు. రికార్డుల్లో ఉండాల్సిన విస్తీర్ణం కంటే ఎక్కువ లేదా తక్కువ భూమి అనుభవదారుల పేర్లపై నమోదు కావడం తదితర సమస్యలు కూడా అనేక గ్రామాల్లో వెలుగు చూస్తున్నాయి. అనుభవదారులపై ఎక్కువ భూమి నమోదు కావడంతో కొన్నవారి పేరిట మ్యూటేషన్లు నిలిచిపోయాయి. దీంతోపాటు వారసత్వంగా రావాల్సిన భూములకు పాసుపుస్తకాల జారీ నిలిచిపోయింది. ఇలా జిల్లాలో మ్యూటేషన్ల పెండింగ్ దరఖాస్తులు 456 గుర్తించి, స్పెషల్‌డ్రైవ్‌లో 198 దరఖాస్తులు పరిష్కరించినట్టు అధికారులు తెలిపారు.

### నిషేధిత జాబితాలో పట్టా భూములు

పట్టాభూములను నిషేధిత జాబితాలో చేర్చినట్టు 562 ఫిర్యాదులు వెలుగులోకి వచ్చాయి. ఆయా భూములు ఎండోమెంట్, వక్ఫ్‌బోర్డు, అసైన్డ్‌భూములుగా ధరణి పోర్టల్‌లో నమోదయ్యాయి. వాటిని నిషేధిత జాబితా నుంచి తొలగించాల్సిందిగా పట్టాదారులు దరఖాస్తు చేసుకోగా పెండింగ్‌లో ఉన్నాయి. ఇలాంటి దరఖాస్తులను కూడా స్పెషల్‌డ్రైవ్‌లో అధికారులు పరిశీలిస్తున్నారు. ఇప్పటివరకు 199 దరఖాస్తులను పరిష్కరించామని, పరిష్కార మార్గంలేని దరఖాస్తులను రిజెక్ట్ చేస్తున్నామని ఓ అధికారి తెలిపారు.

### జీఎల్ఎం దరఖాస్తులు 1,555

ధరణి పోర్టల్‌లో జరిగిన పొరపాట్లను సరిచేసుకునేందుకు ఆన్‌లైన్‌లో మీ-సేవ ద్వారా గ్రీవెన్స్ లాండ్ మ్యాటర్స్‌కు 1,555 మంది దరఖాస్తు చేసుకున్నారు. ఇందులో 458 సమస్యలకు స్పెషల్‌డ్రైవ్‌లో పరిష్కారం చూపారు. పాస్‌బుక్ డేటా కరెక్షన్‌కు సంబంధించి 2,597 మంది దరఖాస్తులు చేసుకోగా 575 పరిష్కరించారు. కోర్టు కేసులకు సంబంధించి 1,204 దరఖాస్తులకుగానూ 526 పరిష్కరించారు.

## ఐఐటీహెచ్‌కు రూ.60 కోట్ల నిధులు

ప్రకటించిన కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం

7వ పేజీలో

## పొట్టకూటి కోసం వెళ్తూ తిరిగిరాని లోకాలకు..

గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు అడ్డా కూలీల మృతి

సంగారెడ్డి జిల్లా శివ్వంపేట బీరు పరిశ్రమ వద్ద ఘటన

7వ పేజీలో

## జహీరాబాద్ కాంగ్రెస్ అభ్యర్థిగా సురేశ్‌షెట్కార్

ఆంధ్రజ్యోతి ప్రతినిధి, సంగారెడి : రానున్న లోకసభ ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా మాజీ ఎంపీ సురేశ్‌షెట్కార్‌ను ఆ పార్టీ అధిష్ఠానం శుక్రవారం ప్రకటించింది. రాష్ట్రంలో తొలి జాబితాలోనే షెట్కార్ పేరుండడం ఆయన వర్గీయుల్లో ఉత్సాహం నింపింది. కాంగ్రెస్ అభ్యర్థిగా సురేశ్‌షెట్కార్ అభ్యర్థిత్వం ఖరారవుతుందని 'ఆంధ్రజ్యోతి'లో రెండ్రోజుల క్రితమే పేర్కొన్నది. ఆయన మూడు పర్యాయాలు ఉమ్మడి మెదక్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడిగా పనిచేశారు. ప్రస్తుతం టీపీసీసీ ఉపాధ్యక్షుడిగా కొనసాగుతున్నారు. 2004 అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణఖేడ్ నియోజకవర్గం నుంచి గెలుపొందిన సురేశ్‌షెట్కార్ 2009లో కొత్తగా ఏర్పడ్డ జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి గెలుపొందారు. 2014 ఎన్నికల్లో జహీరాబాద్ పార్లమెంట్ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2018 అసెంబ్లీ ఎన్నికల్లో నారాయణఖేడ్ కాంగ్రెస్ అభ్యర్థిగా పోటీ చేసి పరాజయం పాలయ్యారు. అయితే ఇటీవల జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో నియోజకవర్గ కాంగ్రెస్‌లో బలమైన నాయకుడిగా డాక్టర్ సంజీవరెడ్డితో ఆయన సయోధ్య కుదుర్చుకున్నారు. నారాయణఖేడ్ ఎమ్మెల్యేగా సంజీవరెడ్డి గెలుపొందడంలో సురేశ్‌షెట్కార్ తనవంతు పాత్ర పోషించారు. అప్పట్లో ఇచ్చిన హామీ మేరకు త్వరలో జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో జహీరాబాద్ టికెట్ పొందిన సురేశ్‌షెట్కార్ విజయం కోసం ఎమ్మెల్యే సంజీవరెడ్డి వర్గీయులు పనిచేయనున్నారు. ఈ పార్లమెంట్ నియోజకవర్గంలో రెండు లక్షలకు పైగా ఓట్లున్న లింగాయత్ సామాజిక వర్గం నుంచి సురేశ్‌షెట్కార్ కాంగ్రెస్ తరఫున బరిలో దిగుతుండగా.. బీజేపీ అభ్యర్థిగా బీబీపాటిల్ పోటీ చేయనుండడం గమనార్హం. బీఆర్ఎస్ నుంచి ఎవరిని బరిలో దింపుతారనేది ఇప్పుడు ఆసక్తికరంగా మారింది.



సురేశ్‌షెట్కార్

BHIMAA SHIVA THANDAVAM నేడే చూడండి




సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
11.00,2.15,6.00,9.15

లక్ష్మీకళ - మూసాపేట్ 11.30,2.45,6.25,9.30
ఏషియన్ తారకరామ - కాచిగూడ 11.15,2.15

GLOBAL CINEMAS LLP

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




సంధ్య 70 ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

మరియు మీ అభిమాన థియేటర్లలో

BHUVANESHWARI PICTURES

నేడే బ్రహ్మాండమైన విడుదల



శాంతి 70 ఎంఎం - నారాయణగూడ 11.00,2.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 10.00am
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 10.45am
ఏషియన్ సినీప్లెక్స్ - ఆర్.సి.పురం 11.00am
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 4.40pm
జీపీఆర్ మాల్ - కూకట్‌పల్లి 10.45am
లక్ష్మీకళ సినీప్లెక్స్ - మూసాపేట్ 11.15am
జె.పి.సినిమాస్ - చందానగర్ 1.15pm

SUPER HIT నేడే చూడండి




సప్తగిరి 70ఎంఎం - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.00,6.00,9.00


SUPER HIT నేడే చూడండి




ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.20am
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.30pm
సినిపొలిస్ - ముసారాంబాగ్ 10.55am
జీవీకే వన్ - మదీనగూడ 1.45pm
వెల్లెస్ సత్య - కవాడిగూడ 5.00pm
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 2.10pm
ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 11.00am
జె.పి.సినిమాస్ - చందానగర్ 7.30pm

SUCHIN CINEMAS 9030161717

SUPER HIT నేడే చూడండి




దేవి 70ఎంఎం ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
11.00,2.15,6.00,9.15

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




మీ అభిమాన థియేటర్లలో
SRI LAKSHMI PICTURES 9885291789

SUPER HIT నేడే చూడండి




సంధ్య 70ఎంఎం - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.00am
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SRI LAKSHMI GAYATRI FILMS 9391176659


## చిన్నశంకరంపేటలో పోలీసుల కవాతు



చిన్నశంకరంపేట కవాతు చేస్తున్న కేంద్ర బలగాలు

చిన్నశంకరంపేట, మార్చి 8: రానున్న పార్లమెంట్ ఎన్నికలు సజావుగా, ప్రశాంతంగా జరిగేందుకు కేంద్ర పోలీసు బలగాలతో కవాతు నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నారాయణగౌడ్ తెలిపారు. శుక్రవారం ఎస్ఐ నారాయణగౌడ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని కేంద్ర పోలీసు బలగాలు ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించాయి. స్థానిక పోలీస్‌స్టేషన్ నుంచి చిన్నశంకరంపేట వీధుల్లో కవాతు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎస్పీ ఆదేశాల మేరకు శాంతి భద్రతల పరిరక్షణ కోసం ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించినట్టు తెలిపారు. ఎన్నికలు సజావుగా సాగేందుకు ప్రజలు సహకరించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ పార్లమెంట్ ఎన్నికల్లో ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. కవాతులో ఏఎస్ఐ లక్ష్మణ్, 100 మంది పోలీసులు పాల్గొన్నారు.

## వట్‌పల్లి ఉర్సు ఏర్పాట్ల పరిశీలన



ఉత్సవాల ఏర్పాట్లను పరిశీలిస్తున్న సీఐ

వట్‌పల్లి, మార్చి 8: వట్‌పల్లిలోని వెంకట ఖ్వాజా దర్గా ఉర్సు సందర్భంగా బందోబస్తు ఏర్పాట్లను శుక్రవారం జోగిపేట సీఐ అనిల్ కుమార్ స్థానిక ఎస్ఐ కోటేశ్వరరావుతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ట్రస్టు సభ్యుడు స్థానిక పోలీస్ సిబ్బందితో ఉత్సవాల నిర్వహణ, ట్రాఫిక్ మళ్లింపు, బందోబస్తు ఏర్పాట్లు తదితర అంశాలపై సమీక్షించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉర్సులో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా భారీ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నామన్నారు

## ఉద్యోగులను అవమానించేలా హరీశ్‌రావు వ్యాఖ్యలు

● ఉపాధ్యాయ సంఘాల నేతల అభ్యంతరం

మెదక్ అర్బన్, మార్చి 8: రైతుబంధు డబ్బులు నిలిపి ఏసీ గదుల్లో కూర్చునే ఉద్యోగులకు ప్రభుత్వం జీతాలు చెల్లించిదని మాజీ మంత్రి హరీశ్‌రావు అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రాజగోపాల్‌గౌడ్, తపస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చల్లా లక్ష్మణ్ శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఇది రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం పాటు పడుతున్న ఉద్యోగులను అవమానించడమేనన్నారు. రైతుబంధుకు తాము వ్యతిరేకం కాదని, రైతులకు, ఉద్యోగుల జీతాలకు సంబంధం ఏమిటని వారు ప్రశ్నించారు. బీఆర్ఎస్ నాయకులు ఇలా ప్రజలను ఉద్యోగులపైకి ఉసిగొల్పి ప్రయోజనం పొందాలనుకోవడం బాధాకరమన్నారు.



ఢిల్లీలో ఐఐటీ-హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తికి షీల్డ్‌ను అందజేస్తున్న కేంద్ర మంత్రి జితేంద్రసింగ్

# ఐఐటీ హైదరాబాద్‌కు రూ.60 కోట్లు

● ప్రకటించిన కేంద్ర శాస్త్ర సాంకేతిక విభాగం

కంది, మార్చి 8 : అత్యాధునిక మైక్రోస్కోపి పద్ధతులను ఉపయోగించి, వినూత్న పరిశోధనలు చేయడానికి సంగారెడ్డి జిల్లా కంది పరిధిలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ హైదరాబాద్‌కు రూ.60 కోట్ల నిధులు మంజూరయ్యాయి. అధునాతన అనలిటికల్ టెక్నికల్ హెల్ప్ ఇన్‌స్టిట్యూట్స్ (సాతీ) పథకం ద్వారా కేంద్ర డిపార్ట్‌మెంట్ ఆఫ్ సైన్స్ అండ్ టెక్నాలజీ (డీఎస్‌టీ) ఈ నిధులను విడుదల చేసింది. ఇటీవల ఢిల్లీలో జరిగిన సాతీ కార్యక్రమంలో ఐఐటీ-హెచ్ పరిశోధనలను అభినందిస్తూ డైరెక్టర్ బీఎస్ మూర్తికి కేంద్ర సైన్స్ అండ్ టెక్నాలజీ సహాయ మంత్రి డాక్టర్ జితేంద్రసింగ్ షీల్డ్‌ను బహూకరించారు. అనంతరం ఐఐటీ-హెచ్ పరిశోధనల కోసం నిధులను ప్రకటించారు. ఈ సందర్భంగా ఐఐటీ-హెచ్ డైరెక్టర్ బీఎస్ మూర్తి మాట్లాడుతూ వినూత్న విభాగాల్లో శాస్త్రవేత్తలను ప్రోత్సహించడానికి ఐఐటీ హైదరాబాద్ ఎప్పుడు సిద్ధంగా ఉంటుందన్నారు. ప్రపంచ స్థాయి పరిశోధనల్లో తమ విద్యార్థులు పోటీ పడుతున్నారని, అందుకు తగిన విధంగా తమ అధ్యాపక బృందం కృషి చేస్తుందని ఆయన వెల్లడించారు. సెంటర్ ఫర్ ఇన్-సిటు అండ్ కోరిలేటివ్ మైక్రోస్కోపి పద్ధతులను ఉపయోగించి శాస్త్రీయ లక్ష్యాలను పరిష్కరించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని బీఎస్ మూర్తి తెలిపారు.

# అడుగంటిన భూగర్భ జలాలు.. ఎండుతున్న వరిపంట

● నెర్రెలు బారుతున్న పొలాలు ● పశువుల మేతగా వరి చేలు ● గోదావరి జలాలు మళ్లించి ఆదుకోవాలని రైతుల వేడుకోలు



ఆకునూరు గ్రామంలో ఎండిపోయిన వరిపంట, (ఇన్‌సెట్‌లో) నెర్రెలు బారిన వరిపొలం, నీళ్లు అందక పొలంలో గేదెలను మేపుతున్న దృశ్యం

చేర్యాల, మార్చి 8 : తలాపున తపాస్‌పల్లి రిజర్వాయర్ ఉన్నా, వేసవి ప్రారంభంలోనే భూగర్భ జలాలు అడుగంటి చేర్యాల, కొమురవెల్లి మండలాల్లో పంటలు ఎండిపోతున్నాయి. కొద్ది రోజులక్రితం వరకు మొగిపురుగు సోకి వరిచేలు దెబ్బ తినడంతో కలవరపడిన రైతులు ప్రస్తుతం పంటలు ఎండుతుండటంతో ఆందోళన చెందుతున్నారు. పచ్చని పొలాలు కళ్ల ముందే నెర్రెలు బారుతుండటంతో కన్నీరుమున్నీరవుతున్నారు. ఎన్ని బోర్లు వేసినా నీరు పడకపోవడంతో గత్యంతరం లేక పొలాల్లో పశువులను మేపుతున్నారు. గతంలో మండుటెండల్లో సైతం దేవాదుల ద్వారా తపాస్‌పల్లి రిజర్వాయర్ నుంచి జనగామ నియోజకవర్గం వ్యాప్తంగా చెరువుల్లోకి గోదావరి జలాలను మళ్లించారు. కానీ ఈసారి నీరు విడుదల చేయకపోవడంతో చెరువులు, కుంటలు బోసిపోతున్నాయి. రోజురోజుకూ ఎండలు పెరిగిపోతుండటంతో రిజర్వాయర్‌లో నిల్వ ఉన్న నీటినైనా చెరువులలోకి మళ్లించి పంటలు కాపాడేందుకు ప్రజాప్రతినిధులు, అధికారులు చొరవ వహించాలని రైతులు వేడుకుంటున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ఆకునూరు గ్రామంలో బోర్లలో సరిగా నీరు రాక సుమారు 100 ఎకరాల వరకు వరి పంట ఎండుముఖం పట్టిందని రైతులు వాపోతున్నారు. మండలంలోని ఇతర గ్రామాల్లో సైతం ఇదేవిధంగా బోర్ల నుంచి నీరందక వరి పొలాలు ఎండుతున్నాయని చెబుతున్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో తాము పంట నష్టాన్ని భరించలేమని వాపోతున్నారు.

### ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తాం

వరి పొలాలు ఎండుతున్న విషయమై మండల వ్యవసాయాధికారి అఫ్రోజ్‌ను సంప్రదించగా.. మండలంలో మొత్తం 19,500 ఎకరాల్లో వరి సాగవుతుందని, ఆయా గ్రామాల్లో 50 నుంచి 100 ఎకరాల చొప్పున వరి పొలాలు నీరందక ఎండుముఖం పట్టాయని పలువురు రైతుల నుంచి ఇప్పుడిప్పుడే ఫిర్యాదులు అందుతున్నట్టు చెప్పారు. ఈ విషయాన్ని తాము ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తామన్నారు.

### తొమ్మిది బోర్లు ఎండిపోయాయి

నాకున్న ఎనిమిది ఎకరాల భూమిలో వరి సాగు చేశాను. 9 బోర్లు ఉన్నప్పటికీ నీరు ఏ మాత్రం రావడం లేదు. భూగర్భజలాలు అడుగంటి పంటకు నీరందక ఎండుముఖం పట్టింది. నీటిని తెచ్చుకుని కాపాడుకునే పరిస్థితి లేదు. కనీసం పశువులనైనా కాపాడుకునేందుకు చేలను మేతగా వేయాల్సిన దుస్థితి నెలకొన్నది. నాతో పాటు చుట్టుపక్కల రైతులు కూడా వరిపొలాల్లో పశువులను మేపుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలి.

**- జంబుల రాంరెడ్డి, ఆకునూరు**

# పోలీసులకు లొంగిపోయిన చిట్టీల వ్యాపారి

● పోలీస్ స్టేషన్ వద్ద బాధితుల ఆందోళన



తూప్రాన్ పోలీసుస్టేషన్ వద్దకు తరలివచ్చిన బాధితులు

తూప్రాన్, మార్చి 8: అధిక వడ్డీ ఆశ చూపి భారీ వసూళ్లతో పరారైన వ్యక్తి పోలీసులకు లొంగిపోయాడు. పోలీసుస్టేషన్‌కు వచ్చి లొంగిపోవడంతో బాధితులు పోలీసుస్టేషన్ వద్దకు చేరుకుని ఆందోళన చేపట్టారు. ఈ సంఘటన మెదక్ జిల్లా తూప్రాన్ పట్టణంలో శుక్రవారం చోటు చేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. తూప్రాన్ పట్టణంలో చిట్టీల వ్యాపారం నిర్వహించే బిజిలిపురం యాదగిరి (37) అధిక వడ్డీ ఆశ చూపించి మెదక్, సిద్దిపేట జిల్లాలకు చెందిన పలువురి వద్ద కోట్లలో వసూళ్లు చేసినట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ నెల 4న పెద్దగుట్ట దర్గాకు భార్య పిల్లలతో వెళ్లి అదృశ్యం కాగా, 6న బాధితులు తూప్రాన్ పోలీసుస్టేషన్ వచ్చి లక్షల్లో చెల్లింపులు చేశామని ఫిర్యాదు చేశారు. పరారీలో ఉన్న యాదగిరి భార్య పిల్లలతో శుక్రవారం పోలీసుస్టేషన్‌కు చేరుకున్నాడు. శుక్రవారం సైతం బాధితులు నష్టపోయామని ఫిర్యాదులు చేశారు. యాదగిరి పోలీసుస్టేషన్‌కు వచ్చిన విషయం తెలుసుకున్న బాధితులు పెద్ద ఎత్తున పోలీసుస్టేషన్‌కు తరలివచ్చి, రోజంతా అక్కడే ఉండి ఆందోళన చేపట్టారు. యాదగిరితో మాట్లాడించాలని డిమాండ్ చేస్తూ గొడవ చేశారు. కొందరినే పోలీసుస్టేషన్‌లో మాట్లాడేందుకు అవకాశం ఇస్తున్నారని, యాదగిరిని బయటకు పంపిస్తే మాట్లాడుతామని బాధితులు డిమాండ్ చేశారు. పోలీసుస్టేషన్ వద్ద ఆందోళన చేస్తున్న బాధితులకు ఎస్‌ఐ శివానందం నచ్చజెప్పారు. ప్రస్తుతం విచారణ చేస్తున్నామని, అధికారులు ఏడుపాయల బందోబస్తులో ఉన్నందున వారు రాగానే పరిశీలన చేస్తారని చెప్పి, పోలీసుస్టేషన్ వద్ద గుమిగూడిన బాధితులను బయటకు పంపించారు. ఇదిలా ఉండగా, ఇంత పెద్దమొత్తంలో తాను తీసుకోలేదని, తనకు కూడా రావల్సి ఉందని యాదగిరి పేర్కొంటున్నాడు.

# మూడు నెలలుగా వేతనాలు రాక.. ఉపాధిహామీ సిబ్బంది విలవిల



తొగుట మండలంలో జరుగుతున్న ఉపాధిహామీ పనులను పర్యవేక్షిస్తున్న సిబ్బంది (ఫైల్)

తొగుట, మార్చి 8: ఉపాధిహామీ కింద ప్రతిరోజూ గ్రామాల్లో జరిగే అభివృద్ధి పనుల్లో కూలీలకు పని కల్పిస్తూ, నిరంతరం పర్యవేక్షించే సిబ్బందికి మూడునెలలుగా వేతనాలు అందక సతమతమవుతున్నారు. అభివృద్ధిలో కీలకపాత్ర వహించే సిబ్బంది వేతనాల కోసం ఎదురు చూస్తూ, అప్పులతో రోజులు వెళ్లదీయాల్సిన దుస్థితి నెలకొన్నది. వివరాల్లోకి వెళ్తే..

గ్రామీణ ప్రాంత ప్రజల వలసల నివారణకు కేంద్ర, రాష్ట్రప్రభుత్వాల సమన్వయంతో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధిహామీ పథకం చేపట్టిన విషయం విదితమే. నిత్యం గ్రామీణ ప్రజలకు పనులు కల్పిస్తూ, ఉపాధిహామీ పథకాన్ని పర్యవేక్షిస్తూ జిల్లాలో వివిధ హోదాల్లో సుమారు 490 మంది సిబ్బంది పని చేస్తున్నారు. అయితే సిబ్బందికి మూడు నెలలుగా వేతనాలు రాక తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. వారికి సుమారు రూ.3 కోట్ల వరకు వేతనాలు రావాల్సి ఉంది. జిల్లాలోని అన్ని గ్రామాల్లో కూలీలకు పనులు కల్పించి వారు చేసిన పనుల కొలతలు తీసుకుని కంప్యూటర్‌లలో నమోదు చేయడం, వారందరిని సమన్వయ పరిచేలా మండల స్థాయి నుంచి జిల్లాస్థాయి వరకు ప్రతిరోజూ ఉపాధిహామీ అధికారులు విధులు నిర్వహిస్తున్నారు. కూలీలకు సక్రమంగా కూలి డబ్బు అందేలా చూస్తున్నారు. ఇందు కోసం జిల్లాలో 319 మంది క్షేత్రసహాయకులు (ఫీల్డ్ అసిస్టెంట్లు), 32మంది కంప్యూటర్ ఆపరేటర్లు, 12 మంది అడిషనల్ ప్రోగ్రాం ఆఫీసర్లు(ఏపీవోలు), 15 మంది ఇంజనీరింగ్ కన్సల్టెంట్స్(ఈసీ), 91 మంది టెక్నికల్ అసిస్టెంట్లు(టీఏ), 21 మంది డీఆర్‌డీఈ సిబ్బందిని ప్రభుత్వం నియమించింది. కూలీలకు పని కల్పిస్తున్న సిబ్బందికి మాత్రం మూడు నెలలుగా వేతనాలు రాకపోవడంతో విలవిల్లాడుతు ఆర్థిక ఇబ్బందులతో కొట్టు మిట్టాడుతున్నారు. జీతాలు రాకపోవడంతో అప్పులు చేస్తున్నామని, ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

### ఉన్నతాధికారులకు నివేదిస్తాం

కేంద్రప్రభుత్వం బడ్జెట్‌లో కేటాయించిన నిధుల శాతం పూర్తవడంతో సిబ్బంది వేతనాల కేటాయింపునకు ఆలస్యమైన మాట వాస్తవమే. దాంతో గత డిసెంబర్ నుంచి సిబ్బందికి వేతనాలు ఇవ్వలేకపోయాం. కూలీలకు మాత్రం సకాలంలో డబ్బులు జమ అవుతున్నాయి. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి త్వరలో వేతనాలు అందేలా చూస్తాం.

**- జయదేవ్, డీఆర్డీఏ పీడీ**

### మూడు నెలలుగా జీతాలు రాలే



ఉపాధిహామీ పథకంలో కూలీలకు పనికల్పిస్తూ నెలనెలా వారికి డబ్బులు వచ్చేలా చూస్తున్నాం. మాకు మాత్రం మూడు నెలలుగా జీతాలు రావడం లేదు. మా కుటుంబ పోషణ కష్టతరంగా ఉంది. ఇల్లు గడవడానికి అప్పులు చేయాల్సి వస్తుంది. ప్రభుత్వం వెంటనే మా జీతాలు తొందరగా విడుదల చేసి న్యాయం చేయాలి.

**- కిషన్‌రాజ్, ఏపీవో సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు**

# అప్పుల బాధతో వ్యక్తి ఆత్మహత్య



శ్రీనివాస్ (ఫైల్)

కొండాపూర్, మార్చి 8: అప్పుల బాధ భరించలేక ఓ వ్యక్తి ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన కొండాపూర్ పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్‌ఐ హరిశంకర్‌గౌడ్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆలియాబాద్‌కు చెందిన హరిజన్ శ్రీనివాస్(40) ప్రైవేట్ ఫైనాన్స్‌లో రుణం తీసుకుని ట్రాక్టర్ నడుపుతూ జీవిస్తున్నాడు. అయితే తన అనారోగ్య కారణాలతో ఫైనాన్స్‌లో వాయిదాలు చెల్లించలేదు. దీంతో ఫైనాన్స్ వారు ట్రాక్టర్‌ను తీసుకెళ్లారు. ఆరోగ్యం సహరించక, అప్పులు తీరక తీవ్ర మనస్తాపానికి గురై ఉదయం 3గంటలకు ఇంట్లో ఎవరికీ చెప్పకుండా పొలం వద్దకు వెళ్లి చెట్టుకు ఉరేసుకున్నాడు. మృతుడి భార్య మంజుల ఫిర్యాదుతో కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్‌ఐ వెల్లడించారు.

## మనుమరాలు ఫిర్యాదు చేసిందని వృద్ధుడు..

కొండాపూర్, మార్చి 8: కుటుంబ తగాదాలతో మనవరాలు తనపై ఫిర్యాదు చేసిందనే మనస్తాపానికి గురైన ఓ వృద్ధుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన శుక్రవారం మండలంలోని మునిదేవునిపల్లి గ్రామంలో చోటు చేసుకున్నది. మునిదేవునిపల్లి గ్రామానికి చెందిన వడ్ల పండరి(68) కుటుంబంలోని మనువడు, మనవడి భార్య గొడవపడ్డారు. కుటుంబ తగాదాలపై సంగారెడ్డి మహిళా పోలీస్ స్టేషన్‌లో మనువడి భార్య ఫిర్యాదు చేసింది. ఫిర్యాదులో తన పేరు పేర్కొనడంతో జీర్ణించుకోలేని పండరి ఉదయం 6 గంటలకు పొలంలో చెట్టుకు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్టు ఎస్‌ఐ తెలిపారు.

## పరిశ్రమలో గాయపడిన మరో కార్మికుడి మృతి

● మూడుకు చేరిన మృతుల సంఖ్య

హత్నూర, మార్చి 8: హత్నూర మండలం గుండ్ల మాచునూర్ గ్రామంలో కోవాలెంట్ పరిశ్రమలో జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మరో కార్మికుడు మృతి చెందాడు. కోవాలెంట్ పరిశ్రమలో ఈ నెల 5న జరిగిన అగ్ని ప్రమాదంలో గాయపడిన ముగ్గురు కార్మికులను ఆసుపత్రికి తరలించగా వినోద్ కుమార్, లై బాబు అనే ఇద్దరు మరణించారు. ఈ ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న జార్ఖండ్ రాష్ట్రానికి చెందిన పాదర్ మరాండ్(50) అనే కార్మికుడు శుక్రవారం మరణించాడు. దీంతో ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య మూడుకు చేరింది.

## పురుగుల మందు తాగిన వ్యక్తి ..

హవేళిఘణపూర్, మార్చి8: ఆర్థిక ఇబ్బందులను భరించలేక ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలోని లింగ్సాన్‌పల్లి గ్రామంలో శుక్రవారం చోటు చేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం.. లింగ్సాన్‌పల్లి గ్రామానికి చెందిన కొత్తపల్లి అనిల్(31) ఆటో నడుపుతూ, వ్యవసాయం చేస్తూ జీవించేవాడు. కొంత కాలంగా మృతుడి భార్య అనారోగ్యం పాలైంది. దీంతో ఆమెను హైదరాబాద్‌లోని కార్పొరేట్ ఆస్పత్రిలో చేర్చి వైద్యం చేయిస్తున్నాడు. దీంతో ఆర్థిక ఇబ్బందులు తలెత్తాయి. గురువారం భార్యను హాస్పిటల్‌లో చూపించి నాగాపూర్‌లోని అత్తవారి ఇంట్లో దింపేసి వచ్చాడు. ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి ఆత్మహత్యా యత్నం చేసుకున్నాడు. గమనించిన ఇరుగు పొరుగు వారు మెదక్ ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. మెరుగైన వైద్యం కోసం గాంధీ ఆస్పత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో మరణించాడు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి పోస్టుమార్టం కొరకు మెదక్ ప్రభుత్వ ఆసుపత్రికి మృతదేహాన్ని తరలించినట్టు తరిలించినట్లు ఏఎస్‌ఐ సమియోద్దీన్ తెలిపారు. మృతుడికి భార్య కవిత, ఇద్దరు కూతుళ్లు ఉన్నారు.

## అల్గోల్ చౌరస్తా వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

జహీరాబాద్, మార్చి 8: పట్టణంలోని అల్గోల్‌చౌరస్తా(డౌన్‌టౌన్)వద్ద గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైందని పట్టణ ఎస్‌ఐ. లక్ష్మారెడ్డి తెలిపారు. ఎస్‌ఐ వివరాల ప్రకారం.. అల్గోల్ చౌరస్తా వద్ద ఓ గుర్తు తెలియని మృత దేహం పడిఉందని స్థానికులు శుక్రవారం సమాచారమిచ్చారు. వయస్సు సుమారు 43ఏళ్ల వరకు ఉంటుందని, ఎర్ర చొక్కా ధరించి ఉన్నట్టు తెలిపారు. శవాన్ని పోస్టుమార్టం నిమిత్తం జహీరాబాద్ ప్రభుత్వాస్పత్రికి తరలించి కేసు నమోదు చేశామన్నారు. మృతుడికి సంబంధించిన వారెవరైన ఉంటే జహీరాబాద్ పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు.

## చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి

చిన్నశంకరంపేట, మార్చి 8: చికిత్స పొందుతూ గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో శుక్రవారం చోటుచేసుకున్నది. ఎస్‌ఐ నారాయణగౌడ్ తెలిపిన వివరాల మేరకు గత నెల 29న గవ్వలపల్లి తాండా కొయ్యమర్రి తండా సమీపంలోని గుర్తు తెలియని వ్యక్తి ఓ చెట్టు నుంచి ప్రమాదవశాత్తు కాలు జారి పడ్డాడు. తీవ్ర గాయాలు కావడంతో తండా వాసులు 108 వాహనంలో మెదక్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. ఆస్పత్రిలో చికిత్సపొందుతూ మృతి చెందాడు. గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో ఉందని, తెలిసిన వారు ఎవరైనా ఉంటే చిన్నశంకరంపేట ఎస్‌ఐ ఫోన్ 8712657937 సంప్రదించాలన్నారు.

## పిల్లలతో సహా మహిళ అదృశ్యం

సిద్దిపేట అర్బన్, మార్చి 8: సిద్దిపేట అర్బన్ మండలం నాంచార్‌పల్లి సమీపంలోని పూజ పౌల్ట్రీ ఫామ్ లో పనిచేస్తున్న బీహార్ రాష్ట్రానికి చెందిన మహిళ తన ఇద్దరు పిల్లలతో కనిపించకుండా పోయినట్లు భర్త ఫిర్యాదు చేశారు. శుక్రవారం 3 టౌన్ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం బీహార్‌కు చెందిన పాట్నా రజాన్ దేవి (30), తన ముగ్గురు పిల్లలు అయినా ప్రీతి(7), లడ్డు (5), ప్రీతి (3)లతో కలిసి గురువారం నుంచి కనిపించడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నాడు. బీహార్ రాష్ట్రానికి చెందిన మేహిల్ కుమార్‌పై తనకు అనుమానం ఉన్నట్లు ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిపారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు త్రీటౌన్ సీఐ విద్యాసాగర్ తెలిపారు.

# మెదక్‌లో కబేళా లేకుండా మాంసం విక్రయాలు

● టెండర్లు పూర్తయినా పనులు చేపట్టని వైనం ● ఇళ్లలోనే పశువుల వధ



రహదారి పక్కనే మాంసం విక్రయాలు జరుపుతున్న దృశ్యం

మెదక్, మార్చి 8: మెదక్ జిల్లా కేంద్రంలో గత దశాబ్దకాలంగా పశువధశాల (కబేళా) లేకుండానే మాంసం విక్రయాలు కొనసాగుతున్నాయి. గతంలో ఫతేనగర్ వీధి పరిధిలో ఉండే ఓ కబేళాలోనే జంతువులను వధించి మాంసం అమ్మేవారు. ఆ భవనం పాతబడిపోవడంతో కూల్చివేశారు. ఆ తర్వాత అప్పటి మున్సిపల్ పాలకవర్గం మరోచోట కబేళా నిర్మించాలని తీర్మానించింది. ఏడాదిక్రితమే పశువధశాల నిర్మాణానికి రూ.2 కోట్ల అంచనా వ్యయంతో అంచనాలను తయారు చేశారు. వెంటనే టెండర్లను సైతం పిలిచారు. ప్రక్రియ పూర్తి కాగానే మొదటి విడతగా రూ.కోటి విడుదలయ్యాయి. అంతా సక్రమంగా జరిగినప్పటికీ నిర్మాణానికి స్థలం ఎంపిక జరగలేదు. జనావాసాల మధ్య పశువధశాల నిర్మించడాన్ని ప్రజలు వ్యతిరేకించడంతో నిర్మాణపు పనులను ప్రారంభించలేదు. జిల్లా కేంద్రమైనప్పటి నుంచి మెదక్ పట్టణం క్రమంగా విస్తరించడంతో తదనుగుణంగా జనాభా సైతం పెరుగుతున్నది. నిత్యం చుట్టు పక్కల గ్రామాల నుంచి మాంసం కొనుగోళ్లు చేస్తూ ఉంటారు. మాంసాహార హోటళ్లు ఎక్కువయ్యాయి.

### పశువులకు వైద్యపరీక్షలేవీ?

ఏళ్ల తరబడి వ్యాపారులు ఇళ్ల వద్దనే పశువుల్ని వధించి మాంసం విక్రయాలు జరుపుతున్నారు. విక్రయాలకు ముందు పశువులకు వైద్య పరీక్షలు జరపడంలేదు. వధించే గొర్రెలు, మేకలు, పొట్టేళ్లు ఆరోగ్యంగా ఉండాలి. గర్భం దాల్చి ఉండరాదు. పైగా 8 కిలోల పైనే బరువు తూగాలి. వాటికి ఎలాంటి అనారోగ్యం సోకినా ఆ జీవాలను మాంసానికి వినియోగించొద్దని నిబంధనలు పేర్కొంటున్నాయి.

### ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పూర్తయితేనే..

పట్టణ జనాభా పెరిగిపోవడంతో మార్కెట్ సరిపోవడం లేదు. ఆదివారం వచ్చిందంటే మార్కెట్ రోడ్డు ట్రాఫిక్‌తో కిక్కిరిసిపోతుంది. మీట్ మార్కెట్‌లో వ్యాపారులకు సరిపోను షాపులు లేక పోవడంతో పట్టణ పరిధిలోని రహదారుల పక్కనే మాంసం విక్రయాలు సాగిస్తున్నారు. దుమ్ము, ధూళీ మధ్య అమ్మకాలు జరుపుతున్నారు. దీంతో వినియోగదారులు డబ్బులు వెచ్చించి మాంసం కొనుగోలు చేసి అనారోగ్యాన్ని కొనితెచ్చుకుంటున్నారు. ప్రస్తుతం కోర్టు సముదాయాల ఎదుట నిర్మిస్తున్న ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులు సాగడంలేదు. పనులు పిల్లర్ల దశలోనే ఆగిపోవడం పట్ల ముందుకు సాగుతాయో..లేదో నని ప్రజలు సందేహం వ్యక్తం చేస్తున్నారు. పాలకులు స్పందించి శీఘ్రగతిన పనులు పూర్తి చేయాలని ప్రజలు కోరుతున్నారు.

## నలుగురు బాలురపై పోక్సో కేసు

చేగుంట మార్చి 8: మండలంలోని ఓ గ్రామానికి చెందిన బాలికపై నలుగురు బాలురు లైంగిక వేధింపులకు పాల్పడిన ఘటన శుక్రవారం ఆలస్యంగా వెలుగు చూసింది. వేధింపులు అధికం కావడంతో బాలిక తన తల్లిదండ్రులకు ఈ విషయం తెలియజేసింది. వారు చేగుంట పోలీసులకు ఫిర్యాదు చేయగా నలుగురు మైనర్ బాలురపై కేసు నమోదు చేసినట్లు సమాచారం.

## మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

మిరుదొడ్డి, మార్చి 8: అనారోగ్య సమస్యలతో బాధపడుతూ మనస్తాపం చెందిన ఓ రైతు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన అక్బర్‌పేట-భూంపల్లి మండలం మోతె గ్రామంలో శుక్రవారం చోటుచేసుకున్నది. అక్బర్‌పేట-భూంపల్లి పోలీసులు, కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం... గ్రామానికి చెందిన పిల్లి భూపతి(49)అనే రైతు కొంతకాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఆస్పత్రుల చుట్టూ తిరుగుతున్నాడు. అయినా ఆరోగ్యం కుదుటపడకపోవడంతో తీవ్ర మనస్తాపం చెంది వ్యవసాయ పొలం వద్ద ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. చుట్టుపక్కల రైతుల నుంచి సమాచారమందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని మృతదేహానికి పంచనామా నిర్వహించారు. కుటుంబసభ్యుల ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్టు తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం దుబ్బాక ఆస్పత్రికి తరలించారు.

# మూగజీవాల దాహార్తి తీరేదెలా?

● నిరుపయోగంగా మారి శిథిలావస్థకు చేరిన నీటి తొట్లు ● పట్టించుకోని అధికారులు ● రూ. లక్షల ప్రజాధనం వృథా



మాచాపూర్‌లో పిచ్చి మొక్కలు, చెత్తతో నిండిన నీటి తొట్లు

చిన్నకోడూరు, మార్చి 8: వేసవిలో మూగజీవాల దాహార్తిని తీర్చేందుకు లక్షల రూపాయలు ఖర్చు చేసి గతంలో మండలంలోని పలు గ్రామాల్లో నీటి తొట్లను నిర్మించారు. అధికారులు, పాలకుల నిర్లక్ష్యంతో వాటిని పట్టించుకునేవారే కరువయ్యారు. దీంతో అవి నిరుపయోగంగా మారి ప్రస్తుతం శిథిలావస్థకు చేరుతున్నాయి.

### దాహార్తితో అల్లాడుతున్న మూగజీవాలు

రోజుకు రోజుకూ ఎండల తీవ్రత పెరిగిపోతున్నది. వేసవిలో అడవికి మేతకు వెళ్లిన మూగజీవాలకు నీరు దొరకని పరిస్థితి. గ్రామంలోని నీటి తొట్లలో నీరు పెడదామంటే, వాటిల్లో నీరు ఉండదు. వ్యవసాయ బావుల వద్ద నీరు అందుబాటులో ఉండదు. అదేవిధంగా చెరువులు, కుంటలు, వాగుల్లో నీటి మట్టం తగ్గడంతో మూగజీవాల దాహార్తిని ఎలా తీర్చాలంటూ పశు పోషకులు తలలు పట్టుకుంటున్నారు. దీంతో ఎక్కడ చూసినా నీరు లేక మూగజీవాలు దాహార్తితో అల్లాడిపోతున్నాయి.

### పట్టించుకోని అధికారులు

గతంలో గ్రామాల శివారు ప్రాంతాల్లో, నీటి వసతి ఉన్న చోట నీటి తొట్లను నిర్మించారు. కొద్ది రోజుల పాటు వాటిని వినియోగించిన ఆ తర్వాత, వాటి నిర్వహణను ఏళ్ల తరబడి పట్టించుకోక పోవడంతో గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లు నిరుపయోగంగా మారాయి. కొన్ని గ్రామాల్లో నీటి తొట్లు బీటలు వారగా, మరి కొన్ని గ్రామాల్లో తొట్ల చుట్టూ పిచ్చి మొక్కలు పెరిగి, చెత్తా చెదారంతో నిండిపోయాయి. వేసవిలో నీటి వసతిని కల్పించడంలో అధికారులు విఫలమవుతున్నట్లు పశువుల పెంపకందారులు, రైతులు వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ఆయా గ్రామాల్లో నిర్మించిన నీటి తొట్లను శుభ్రం చేసి వినియోగంలోకి తీసుకురావాలని పశువుల పెంపకం దారులు, రైతులు కోరుతున్నారు.

# గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరి మృతి

● సంగారెడ్డి జిల్లా శివ్వంపేట బీరు పరిశ్రమ వద్ద ఘటన



నెనావత్ అశోక్(ఫైల్) | ఘటనాస్థలంలో పడి ఉన్న మృతదేహాలు | లకావత్ శ్రీను (ఫైల్)

పుల్‌కల్, మార్చి 8: గుర్తు తెలియని వాహనం బైక్‌ను ఢీకొన్న ఘటనలో ఇద్దరు అడ్డా కూలీలు దుర్మరణం చెందారు. ఈ ఘటన సంగారెడ్డి జిల్లా చౌటకూర్ మండలంలోని సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై శివ్వంపేట గ్రామ శివారులోని చార్మినారు బీరు పరిశ్రమ వద్ద శుక్రవారం ఉదయం చోటుచేసుకున్నది. వివరాల్లోకి వెళ్తే.. అల్లాదుర్గం మండలం ముప్పారం గిరిజన తండాకు చెందిన నెనావత్ అశోక్(30), టేక్మాల్ మండలం మల్కాపూర్(అంతాయపల్లి) గిరిజన తండాకు చెందిన లకావత్ శ్రీను(35) జిల్లా కేంద్రమైన సంగారెడ్డి పట్టణంలో కూలీ పనులు చేసుకుంటూ కుటుంబాలను పోషించుకుంటున్నారు. ఇద్దరిదీ బావ బామ్మర్దుల బంధుత్వం. ఇద్దరు శుక్రవారం ఉదయం గడిపెద్దాపూర్ చౌరస్తా వద్ద కలుసుకుని అశోక్ బైక్‌పై సంగారెడ్డికి కూలీ పని కోసం బయలుదేరారు. ఈ క్రమంలో శివంపేట బీరు పరిశ్రమ వద్దకు రాగానే సంగారెడ్డి-నాందేడ్, అకోలా 161 జాతీయ రహదారిపై ప్రయాణిస్తుండగా వెనుక వైపు నుంచి వేగంగా వస్తున్న గుర్తు తెలియని వాహనం వారి బైక్‌ను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో బావబామ్మర్దులిద్దరూ అక్కడికక్కడే మృతిచెందారు. హెల్మెట్ ధరించి మోటార్ బైక్ నడుపుతున్న అశోక్, వెనుక కూర్చున్న శ్రీను తలపై నుంచి వాహనం దూసుకు వెళ్లడంతో తలలు ఛిద్రమై, సంఘటనా స్థలమంతా రక్తసిక్తమయింది. ఈ సమాచారమందుకున్న ఇరు కుటుంబాల సభ్యులు ఘటనా స్థలానికి చేరుకోవడంతో ఆ ప్రాంతమంతా రోదనలతో హృదయవిదారకంగా తయారైంది. పుల్కల్ ఎస్‌ఐ శ్రీకాంత్ ఘటనా స్థలానికి చేరుకుని మృతదేహాలను సంగారెడ్డి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పోస్టుమార్టం అనంతరం మతదేహాన్ని కుటుంబసభ్యులకు అప్పగించారు. అందుబాటులో ఉన్న సీసీ కెమెరాల పుటేజీలను పరిశీలిస్తున్నట్టు పోలీసులు తెలిపారు. కాగా ఒకేసారి బావ బామ్మర్దులిద్దరూ మృతి చెందడటంతో ఆ కుటుంబాల్లో తీవ్ర విషాదం నెలకొన్నది. ప్రమాద స్థలాన్ని గిరిజన సంక్షేమ సంఘం ఉమ్మడి మెదక్ జిల్లా అధ్యక్షుడు జైపాల్‌నాయక్ సందర్శించి, బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. మృతుల కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలని కోరారు.


## ఉపాధి కూలీలకు జియో ట్యాగ్ వద్దు



సీహెచ్ కొనాపూర్ లో ఉపాధి కూలీల సమస్యలను అడిగి తెలుసుకుంటున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నర్సింహులు

కొండాపూర్, మార్చి 8: ఉపాధి కూలీలకు పని ప్రదేశంలో టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మంచి నీరు వంటి సౌకర్యాలను కల్పించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం డిమాండ్ చేసింది. శుక్రవారం మండల పరిధిలోని సీహెచ్ కొనాపూర్‌లో ఉపాధి కూలీలను కలిసి వారి సమస్యలను తెలుసుకొని మాట్లాడారు. ఉపాధి హామీలో చేస్తున మార్పులను రద్దు చేయాలన్నారు. ఉపాధి కూలీలకు జియో ట్యాగ్ పెట్టొద్దని, సూచిస్తూ కేంద్రా ప్రభుత్వం అనుసరిస్తున్న విధివిధానాలను దుయ్యబట్టారు. పని ప్రదేశంలో జియో ట్యాగ్ పేరుతో కూలీల ఫొటోలు పెట్టడంతో అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నరన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా కూలీ రేట్లు పెంచాలని, కూలీల బకాయిలు వెంటనే చెల్లించాలని వారు డిమాండ్ చేశారు. లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా ఆందోళనలు చేపడుతామని హెచ్చరించారు. కార్యక్రమంలో సభ్యులు రాములు, అం.నేయులు, మల్లేశం, రసూల్, పాండు, కూలీలు మల్లేశం, శేఖర్,లక్ష్మీ, సుగుణమ్మ, వెంకటయ్య, రత్నయ్య పాల్గొన్నారు.

## ఉత్సాహంగా జిల్లాస్థాయి పుట్‌బాల్ పోటీలు



ప్రథమ స్థానంలో నిలిచిన మెదక్ జట్టు

మెదక్ అర్బన్, మార్చి 8: అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మెదక్ పుట్‌బాల్ అకాడమీ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఇందిరా గాంధీ మైదానంలో బాలికలకు జిల్లాస్థాయి పుట్‌బాల్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో నాలుగు జట్లు పాల్గొనగా.. మెదక్ జట్టు ప్రథమ బహుమతి సాధించింది. ప్రతిభ కనబరిచిన జట్లకు డీవైఎస్‌వో నాగరాజు చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పుట్‌బాల్ అసోసియేషన్ కార్యదర్శి వంశీ, కోశాధికారి రూపేందర్, పీఈటీ రవి, కోచ్‌లు ప్రకాశ్, భాగ్యమ్మ, అకాడమీ సభ్యులు ప్రశాంత్, వినయ్, మున్నా తదితరులు పాల్గొన్నారు.

# శివోహం

మహాశివరాత్రిని పురస్కరించుకొని శుక్రవారం సంగారెడ్డి, మెదక్ జిల్లాల్లో శివాలయాలు కిటకిటలాడాయి. వేకువజాము నుంచే శివాలయాల్లో అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో భక్తులు పాల్గొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా భక్తులు ఉపవాస దీక్షలు చేపట్టారు. మొక్కులు తీర్చుకునేందుకు శివాలయాల వద్ద భక్తులు బారులు తీరారు. హర హర శంభోశంకర, ఓం శివాయనమః నామస్మరణతో దేవాలయాలు మార్మోగాయి. పలు ఆలయాల్లో ఎమ్మెల్యేలు, అధికారులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

– ఆంధ్రజ్యోతి న్యూస్ నెట్‌వర్క్


ఝరాసంగం: కేతకీ ఆలయం ఎదుట విద్యుత్ దీపాల అలంకరణలో శివ పార్వతులు


మహాశివరాత్రి సందర్భంగా పాపన్నపేట మండలం ఏడుపాయల ఆలయం వద్ద భక్తజన సందోహం


బొంతపల్లి వీరభద్ర ఆలయంలో భక్తుల క్యూ


కంగ్టి పట్టణంలోని సిద్ధేశ్వర దేవాలయంలో..


ఖేడ్‌లోని కాశీనాథ్ ఆలయంలో అభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే సంజీవరెడ్డి దంపతులు


మెదక్ రామాలయంలో శివునికి పూజలు చేస్తున్న భక్తులు


చౌటకూర్‌లోని అన్నపూర్ణ కాశీవిశ్వేశ్వరాలయంలో ఉపవాస దీక్షలు విరమిస్తున్న మహిళలు


సామగ్రి నెత్తిన పెట్టుకుని ఏడుపాయలకు తరలుతున్న భక్తులు


ఝరాసంగం మండలం కేతకీ ఆలయంలో పూజలు నిర్వహిస్తున్న ఎంపీ బీబీ పాటిల్, మాజీ మంత్రి చంద్రశేఖర్


జహీరాబాద్ శివాలయంలో పూజలు చేస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు, బీఆర్ఎస్ నాయకులు


హవేళీఘణపూర్ మండలం ముత్తాయికోట సిద్ధేశ్వరాలయంలో పూజలు చేస్తున్న భక్తులు


సంగారెడ్డి మండలం ఫసల్‌వాది శివారులో జ్యోతిర్వాస్తు విద్యాపీఠంలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన శివలింగం


పటాన్‌చెరులోని మల్లికార్జున ఆలయంలో ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి


చిన్నశంకరంపేటలోని సోమేశ్వరాలయంలో..


జిన్నారంలో శివపార్వతుల పల్లకీ సేవ నిర్వహిస్తున్న భక్తులు


నర్సాపూర్ శివాలయంలో బారులు తీరిన భక్తులు


చిలప్‌చెడ్ చండూరులో రామలింగేశ్వర స్వామి ఆలయంలో..


వెల్దుర్తి మండలంలోని బస్వాపూర్ భ్రమరాంబ మల్లికార్జునస్వామి ఆలయంలో శివలింగానికి పూజలు చేస్తున్న భక్తులు

## కిటకిటలాడిన పండ్ల దుకాణాలు

నారాయణఖేడ్/వెల్దుర్తి, మార్చి 8: శివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం పండ్ల దుకాణాలు జనాలతో కిటకిటలాడాయి. నారాయణఖేడ్ పట్టణంలో పండ్ల దుకాణాల వద్ద జనాల తాకిడి కనిపించింది. శివరాత్రి ఉపవాస దీక్షలో ఉన్నవారు విరమించడానికి పండ్లను తీసుకుంటారు. దీక్షధారుల అవసరాలను దృష్టిలో పెట్టుకొని వ్యాపారులు పోటాపోటీగా దుకాణాలను ఏర్పాటు చేసి, అమ్మకాలు జరిపారు. అరటి పండ్లు డజన్ రూ.80వరకు విక్రయించగా, కర్బూజ కిలో రూ.100, తర్బూజ కిలో రూ.30, బ్లాక్ గ్రేప్స్ కిలో రూ.160, గ్రీన్ గ్రేప్స్ కిలో రూ.100 చొప్పున విక్రయించారు. పేడ్ కర్జూరాలు నాణ్యతను బట్టి కిలో రూ.300ల వరకు విక్రయించారు. ఆపిల్స్, మోసంబి, సంత్రాలు ఒక్కొక్కటి రూ.25 చొప్పున విక్రయించారు. వెల్దుర్తిలో వెలిసిన పండ్ల దుకాణాల్లో పండ్ల ధరలు ఆకాశాన్నంటాయి.


వెల్దుర్తిలో పండ్లను కొనుగోలు చేస్తున్న ప్రజలు

## వీరభద్రస్వామి ఆలయ పాలకవర్గ ఏర్పాటు ఎప్పుడు?

- చైర్మన్ పదవిపై కాంగ్రెస్ నేతల ఆశలు
- అధిష్ఠానం చుట్టూ ఆశావహుల ప్రదక్షిణలు

గుమ్మడిదల, మార్చి 8: గుమ్మడిదల మండలం బొంతపల్లి-వీరన్నగూడెం వీరభద్ర స్వామి ఆలయ నూతన పాలకవర్గ ఏర్పాటుపై కాంగ్రెస్ నేతలు ఆశలు పెంచుకున్నారు. ఏడాది క్రితం పాలకవర్గ పదవీకాలం ముగిసినప్పటికీ ఇప్పటివరకు కొత్త కమిటీని ఏర్పాటు చేయలేదు. ప్రస్తుతం రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడంతో నామినేటెడ్ పదవుల కోసం ఆ పార్టీ నాయకులు ప్రయత్నాలు చేస్తున్నారు. చైర్మన్ పదవి కోసం అధిష్ఠానం చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్నారు. కొన్ని రోజుల నుంచి ఆలయ పాలకవర్గం ఏర్పాటు కోసం కాంగ్రెస్ నాయకులు నియోజకవర్గ స్థాయి నేతలతో చర్చించినట్లు సమాచారం. చైర్మన్ పదవి కోసం గుమ్మడిదల మండలానికి చెందిన యువ నాయకుడు తీవ్ర ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికే ముఖ్య నేతలను కలిసి మద్దతు కోరినట్లు తెలిసింది. కానీ బొంతపల్లి-వీరన్నగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు అడ్డుపడుతున్నట్లు తెలిసింది. మొదటి నుంచి చైర్మన్ పదవి ఈ రెండు గ్రామాలకు చెందిన వారికే ఇవ్వడం గత ప్రభుత్వాల నుంచి ఆనవాయితీగా వస్తున్నది. ఈసారి కూడా ఈ ప్రాంత వాసులకే దక్కాలని కొందరు సీనియర్ నాయకులు తమ అభిప్రాయాన్ని అధిష్ఠానానికి వినిపిస్తున్నారు. దీంతో గుమ్మడిదల మండల కాంగ్రెస్ నాయకులు అధినాయకులతో చర్చించనున్నట్లు తెలిసింది. వచ్చే నెలలో బ్రహ్మోత్సవాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో పాలకవర్గం ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు.


బొంతపల్లి వీరభద్రస్వామి ఆలయం

## పోచారంలో సీసీ రోడ్డు పనులు ప్రారంభం


రోడ్డు పనులను ప్రారంభిస్తున్న కాంగ్రెస్ నాయకులు

పుల్‌కల్, మార్చి 8: మండలంలోని పోచారం గ్రామంలో రూ.20 లక్షల వ్యయంతో సిమెంటు రోడ్డు పనులను కాంగ్రెస్ నాయకులు శుక్రవారం ప్రారంభించారు. గ్రామాభివృద్ధికి నిధులు మంజూరు చేయాలంటూ మంత్రి దామోదర్ రాజనర్సింహను స్థానిక కాంగ్రెస్ నాయకులు కోరారు. స్పందించిన మంత్రి ఎంఎన్ఆర్ఈజీఎస్ పథకం కింద రూ.20 లక్షలు మంజూరు చేశారు. ఈ నిధులతో పనులను ప్రారంభించారు. అడిగిన వెంటనే నిధులు మంజూరు చేసిన మంత్రి దామోదర్‌కు నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పి.లక్ష్మారెడ్డి, మాణిక్యరెడ్డి, రంగారి వెంకట్‌రెడ్డి, శ్రీనివాస్‌రెడ్డి, మాణిక్యం, శంకరయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల నూతన కమిటీ ఎన్నిక


వట్‌పల్లి మండల నూతన కార్యవర్గ సభ్యులు

వట్‌పల్లి, మార్చి 8: బీజేపీ వట్‌పల్లి మండల నూతన కమిటీని శుక్రవారం ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా సురేష్‌గౌడ్, ప్రధాన కార్యదర్శిగా యాదయ్య, ఉపాధ్యక్షుడిగా శివమూర్తి, కోశాధికారిగా శేఖర్, మహిళా మోర్చా అధ్యక్షురాలిగా వడ్ల కృప, యువ మోర్చా అధ్యక్షుడిగా పాండు, కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో అసెంబ్లీ కన్వీనర్ మఠం చంద్రశేఖర్, మండల మాజీ అధ్యక్షుడు మధుసుధన్‌రెడ్డి, నాయకులు వడ్ల నాగేశ్వర్ పాల్గొన్నారు.

### బీజేపీలో చేరిన బోర్గి సంజీవ్

నారాయణఖేడ్: వైఎస్ఆర్ తెలంగాణ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా పనిచేసిన తెలంగాణ పోలీసు ఉద్యమకారుడు బోర్గి సంజీవ్ శుక్రవారం హైదరాబాద్‌లో జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ సమక్షంలో బీజేపీలో చేరారు.

## ఈ నెల 14న మందకృష్ణ మాదిగ రాక

మాసాయిపేట, మార్చి 8: ఈ నెల 14న ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ మెదక్ పట్టణానికి వస్తున్నట్లు ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాసాయిపేట యాదగిరి మాదిగ, నాయకులు ఛత్రపతి, యాదగిరి, గుడ్డి శోభ, ముక్క వినోద్, పరమేష్ శుక్రవారం తెలిపారు. మెదక్ టీఎన్జీవో భవన్‌లో 14న మెదక్ పార్లమెంటరీ స్థాయి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సమావేశానికి మందకృష్ణ ముఖ్యఅతిథిగా విచ్చేస్తున్నట్లు వెల్లడించారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, ఎమ్మెస్పీ అనుబంధ సంఘాల నాయకులు తప్పనిసరిగా హాజరు కావాలని కోరారు. పార్లమెంట్ ఎన్నికలకు సన్నద్ధం అయ్యేలా ప్రణాళికలు అంశాలపై నిర్ణయాలు తీసుకుంటారని ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు.

**PUBLIC NOTICE**

The General Public is hereby inform that **SRI. LINGANNA GARI SHIVA REDDY S/O. LINGANNA GARI JOGI REDDY** AGE 25 YEARS, OCCUPATION : BUSINESS, R/O. H.NO:-2-73, **MALLEPALLY, NEAR HANUMAN TEMPLE, MALLEPALLE VILLAGE, SANGAREDDY DIST, TELANGANA STATE.** My **Client M/s SHRIRAM FINNACE LTD.** Sangareddy Branch, Sanga Reddy Dist with a Requesting to advance of Loan by Mortgaging his Property.

**DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.**

All that the House bearing Door no: 5-86, That the total admeasuring area extent 107.00 SQ YARDS OR 963 SQ FEETS OR 89.46 SQ MTRS BUILT UP AREA 963.005 FEETS, ROOF COVERED WITH MANGALORE TILES Situated at **MALLEPALLYVILLA** & G.P., Kondapur mandal, Sangareddy District. Under the Jurisdiction of District Registrar Sangareddy And **S.R.O Sadasivpet, And BOUNDED AS FOLLOWS: NORTH:** 15' FEET WIDE ROAD , **SOUTH:** 15' FEET WIDE ROAD , **EAST:** 60' FEET WIDE ROAD, **WEST:** HOUSE OF POLICE KISTA REDDY AND OTHERS.

Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersingh with document proof substantiating his / her / their objections claims details if dispures etc., within ( 5 ) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

**Sd/-AravindKulkarani Advocate,**
**Sangareddy PH: 8498832643, 8639166516.**

**PUBLIC NOTICE**

The General Public is hereby inform that **SRI. KATIKA RAMESH S/O.KATIKA BABU** AGE 43 YEARS , OCCUPATION: BUSINESS, R/O. **H.NO;-11-2 RANGAREDDY NAGAR COLONY, CHEVELLA, VILLAGE AND MANDAL, RANGA REDDY DIST, TELANGANA STATE.** My **Client M/s SHRIRAM FINNACE LTD.** Sangareddy Branch, Sanga Reddy Dist with a Requesting to advance of Loan by **Mortgaging his Property.**

**DESCRIPTION AND LOCATION OF THE PROPERTY.**

Registration District Mahabub Nagar, Sub-District Jadcharla, Mandal: Rajapur, Gram Panchayat and Village: Sub-Registrar Jadcharla Suburb of Deed No. The plot purchased by me vide No. 26100/2019 & 26101/2019 is in my name. Plot property in my possession,Survey No 856/A, 856/EE , Plot No.2 ,158-00 Square yards, 131-45 ,Square meters , And Survey No. 856/AA, 856/E, Plot No. 3 , 141-62 Square Yards, 118-00 Square **Meters Boundaries of this plot: -Land of: East:** J. Shivaiah and others, **West:** 25 feet road, **North:** - Plot No. 1 , **South:** Plot No. 4

Institution if having objections, Claims interest disputed for the above, intended transaction he / she / they may contact the undersign with document proof substantiating his / her / their objections claims details if disputes etc., within ( 5 ) days from the date of publication please take notice that if no objection claims are received within period prescribed above. My client will proceed with transaction as if there no III party claims objections disputed in respect of above said property and thereafter no claims objections disputes will be entertained.

**Sd/-AravindKulkarani Advocate,**
**Sangareddy PH: 8498832643, 8639166516.**

## అన్ని రంగాల్లో రాణిస్తున్న మహిళలు

- నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ అశోక్

నర్సాపూర్, మార్చి 8: ఒకప్పుడు వంటింటికే పరిమితమైన మహిళలు నేడు పురుషులతో సమానంగా అన్ని రంగాల్లో రాణిస్తూ ప్రత్యేకతను చాటుకుంటున్నారని మున్సిపల్ చైర్మన్ డి.అశోక్‌గౌడ్ పేర్కొన్నారు. శుక్రవారం మహిళా దినోత్సవం సందర్భంగా నర్సాపూర్ మున్సిపల్ ఆధ్వర్యంలో మెప్మా రిసోర్సు పర్సన్లు, అంగన్‌వాడీ టీచర్లు, మున్సిపల్ మహిళా సిబ్బందికి సన్మానం చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ.. మహిళలు ఆర్థికంగా ఎదిగితేనే కుటుంబం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. కార్యక్రమంలో కౌన్సిలర్ రాంచందర్, మేనేజర్ మధుసుదన్, జేఏ నగేష్ పాల్గొన్నారు.


జహీరాబాద్‌లోని మహీంద్రా కర్మాగారంలో నిర్వహించిన వేడుకల్లో పాల్గొన్న మహిళా ఉద్యోగులు, కర్మాగార అధికారులు


నర్సాపూర్‌లో మహిళా సిబ్బందిని సన్మానించిన మున్సిపల్ చైర్మన్ అశోక్, తదితరులు

### మహీంద్రా కర్మాగారంలో

జహీరాబాద్, మార్చి 8: మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని శుక్రవారం మహీంద్రా కర్మాగారంలో మహిళా కార్మికులను సన్మానించారు. సమాజంలో మహిళా శక్తి అత్యున్నతమైందని కర్మాగారం అధికారులు ప్లాంట్‌హెడ్ అనిల్‌కుమార్, డీజీఎం ప్రదీప్‌గౌడ్, అడ్మిన్ అధికారి జలందర్‌రెడి, ఫైర్‌అధికారి అనీష్ పేర్కొన్నారు. సమాజంలో మహిళలు అన్నిరంగాల్లో దూసుకుపోతున్నారన్నారు. పురుషులతో సమానంగా మహిళలు పనిచేయడం పట్ల వారు సంతోషం వ్యక్తం చేశారు.

- **మనోహరాబాద్:** మహిళా దినోత్సవం సందర్భంగా మనోహరాబాద్ మండలం ప్రభుత్వ పాఠశాలకు చెందిన ఉపాధ్యాయుడు బ్రహ్మచారి చాక్‌పీస్‌పై తల్లి, బిడ్డల ప్రేమను తెలిపేలా చిత్రాన్ని గీశారు.

## బీవీఆర్ఐటీలో విద్యుత్ వాహనాల పోటీలు

- విద్యార్థినులు తయారు చేసిన వాహనాల ప్రదర్శన

నర్సాపూర్, మార్చి 8: నర్సాపూర్ సమీపంలోని బీవీఆర్ఐటీ కాలేజీలో నిర్వహిస్తున్న బాజా సైండియా-24 పోటీలో భాగంగా శుక్రవారం విద్యుత్ వాహనాల పోటీలు నిర్వహించారు. విష్ణు మోటార్ స్పోర్ట్స్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం నిర్వహించారు. మహిళ దినోత్సవం సందర్భంగా ఈ బాజా పోటీలు మూడవ రోజు శుక్రవారం కేవలం విద్యార్థినులు తయారు చేసిన వాహనాలను ప్రదర్శించి, పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా విష్ణు ఎడ్యుకేషనల్ సొసైటీ చైర్మన్ కె.వి.విష్ణురాజు మాట్లాడుతూ.. మహిళలను అన్ని రంగాల్లో ప్రోత్సహించి వారికి అవకాశాలు కల్పించినప్పుడే మహిళా దినోత్సవానికి సార్థకత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ సంస్థల మహిళా ప్రతినిధులు శివానిపర్మార్, ఖుష్బుగుప్తా, దీప్తిసింగ్, గాయత్రి, ఎలంగేశ్వరీ, ఆర్గనైజింగ్ చైర్మన్ సంజయ్‌నిబంధే, ప్రిన్సిపాల్ సంజయదూబె, కళాశాల డైరెక్టర్ లక్ష్మిప్రసాద్, డైరెక్టర్ ఆఫ్ ఇండస్ట్రీ రిలేషన్స్ సతీష్‌చంద్ర, కో ఆర్డినేటర్ మనోనీత్, కాంతారావు, శ్రీనివాస్‌రాజు పాల్గొన్నారు.



పోటీల్లో పాల్గొనేందుకు సిద్ధమవుతున్న విద్యార్థినులు


కార్యక్రమంలో వివిధ సంస్థల మహిళా ప్రతినిధులు